క్లుప్తంగా

19న కేపీ నాగార్జునరెడ్డి నామినేషన్ దాఖలు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేపీ నాగార్జునరెడ్డి ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన కార్యాలయ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

నేడు అన్నా ఎన్నికల ప్రచారం

పొదిలి రూరల్: పొదిలి మండలంలోని అన్నవరం, ఏలూరు, తలమళ్ల, ఉప్పలపాడు గ్రామాల్లో బుధవారం అన్నా వెంకట రాంబాబు ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి తెలిపారు. తొలుత ఉదయం 9 గంటలకు అన్నవరంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఏలూరు, ఉప్పాలపాడు తలమళ్ల గ్రామాల్లో ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల కన్వీనర్లు, గృహసారథులు పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

నేడు యవ్వనస్థుల కూడిక

మార్కాపురం టౌన్: పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్ తెలుగు బాప్టిస్టు టౌన్ చర్చిలో చర్చి యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఒక్కరోజు యవ్వనస్థుల కూడిక నిర్వహిస్తున్నట్లు యూత్ డైరెక్టర్ డాక్టర్ జి. లీనాగ్రేస్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా వెంపర్లకు చెందిన పాస్టర్ నిరీక్షణ్‌పాల్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని పట్టణ, మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

పొదిలి రూరల్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని నియోజికవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. మంగళవారం పొదిలి మండలంలోని ఏలూరు, సల్లూరు, ఉప్పలపాడు, తలమళ్ల, ఆముదాలపల్లి, ఈగలపాడు, పాములపాడు, కుంచేపల్లి, దాసళ్లపల్లి, మల్లవరం, సూదనగుంట, తుమ్మగుంట, అక్కచెరువుపోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో కిటికీలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ర్యాంపులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ కోటయ్య, ఆర్ఐ సుబ్బారావు ఉన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

మార్కాపురం రూరల్: వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా గెలిపించుకునేందుకు తమ వంతు సహకారం అందజేస్తామని వలంటీర్లు అన్నారు. మంగళవారం మండలంలోని 9 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను మార్కాపురం ఎంపీడీఓ తోట చందనకు సమర్పించారు. రాయవరం గ్రామానికి చెందిన ఎస్‌కే లతీఫ్, ఎం.మల్లేశ్వరీ, బి.సుబ్బమ్మ, ఎం.మానస, కె.కల్పన, కోటేశ్వరి, నాగసావిత్రి, నాగమణి, పి.శ్రీనివాసులు రాజీనామా చేశారు.

అర్ధరాత్రి గొర్రెల కాపర్లపై దాడి

అర్ధవీడు(బేస్తవారిపేట): మండలంలోని మొహిద్దీన్‌పురంలో భార్యాభర్తలైన గొర్రెల కాపరులు నాగరాజు, అనూరాధలపై అర్ధరాత్రి దాడి చేసి గొర్రెలు అపహరించారు. వివరాల్లోకి వెళితే..సోమవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో నాగరాజు, అనూరాధలు నిద్రిస్తున్న సమయంలో గొర్రెల మందలో అలికి అయింది. దీంతో నాగరాజు గొర్రెల మంద వద్దకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తి నేలపై పడుకొని కనిపించగా..అతన్ని ప్రశ్నించాడు. అదే సమయంలో అనూరాధ అక్కడకు రాగా దుండగుడు కత్తితో ఆమెపై దాడి చేశాడు. దీంతో తీవ్ర గాయలై కిందపడిపోయంది. ఆమెను పైకి లేపేందుకు నాగరాజు వెళ్లగా..దొంగ అక్కడ నుంచి పరారయ్యాడు. దొంగను పట్టుకునే క్రమంలో నాగరాజుకు తలపై గాయాలయ్యాయి. బంధువులు తీవ్రంగా గాయపడిన ఇద్దరిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం మార్కాపురం అక్కడి నుంచి గుంటూరుకు తీసుకెళ్లారు. షెడ్డు వద్ద గొడవ జరుగుతున్న సమయంలో సమీపంలోని అంకాలమ్మ గుడి వద్ద నుంచి ఆటో, రెండు మోటార్ సైకిళ్లు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అప్పటికే షెడ్డు నుంచి 10 గొర్రెలు అపహరణకు గురైనట్లు గుర్తించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

యర్రగొండపాలెం:ప్రజాస్వామ్యంలోఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.శ్రీలేఖ అన్నారు. మంగళవారం ఓటర్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు



రజకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి



కాపు కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి

కురిచేడు: మండలంలోని తూర్పుహరిజనవాడ, గొల్లపాలెం గ్రామాల నుంచి టీడీపీకి చెందిన పలువురు నాయకులు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తూర్పుహరిజనవాడకు చెందిన చెన్నకేశవులు, బాబు, వెంకటేశ్వర్లు, గొల్లపాలెం గ్రామానికి చెందిన బొరిగొర్ల రమణయ్య, ఆరుమాళ్ల శ్రీనులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, మైనార్టీ నాయకులు ఖాశీం, వెంకటనారాయణలు శివప్రసాదరెడ్డికి పరిచయం చేశారు.

70 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

ముండ్లమూరు: మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ లోకి వలసల జోరు కొనసాగుతోంది. వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని నిత్యం పలువురు కలిసి పార్టీలో చేరుతున్నారు. మంగళవారం ఈదర గ్రామానికి చెందిన కాపులు తోట వెంకయ్య, పాడే వెంకటరావు, నాగుమల్లి లక్ష్మీనారాయణ, కూడాల యలమంద, తోటా శ్రీను, పొన్నపల్లి శ్రీను, నాగుమల్లి పెదగురవయ్యలతో పాటు మరో 25 కాపు కుటుంబాలు, ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన బీసీ వర్గానికి చెందిన మాజీ సర్పంచ్ వేముల శ్రీను, వేముల రమేష్, బత్తుల ప్రీను, తన్నీరు శివ, చిన రమేష్, ఓర్సు శ్రీధర్, తన్నీరు ప్రసాద్, వేముల రామాంజి, వేముల ఏడుకొండలు, కొండలుతో పాటు విశ్వబ్రాహ్మణ కులాలకు చెందిన 45 బీసీ కుటుంబాల వారికి డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ వేముల పద్మాజానకిరామయ్య, సర్పంచ్ వేముల పద్మా శ్రీనివాసరావు, చింతల అంజిరెడ్డి, నాగరాజు, గురవయ్య, సామ్యేలు, అబ్బుని అంజిరెడ్డి, ఇరుగుల కొండారెడ్డిలు వారిని పార్టీలోకి స్వాగతించారు. వారం రోజుల్లో 200 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేత

బేస్తవారిపేట: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో టీడీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి, సీనియర్ నాయకుడు దోమల వెంకట రమణ, అతని అనుచరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి టీడీపీ జిల్లా నాయకుడు దోమల వెంకట రమణ, వెంకట సుబ్బయ్య, చంద్రమౌళి, అంకిరెడ్డి, సత్తార్‌లకు వైఎస్సార్ సీపీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి గుప్తా పాల్గొన్నారు.

50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

అర్ధవీడు (బేస్తవారిపేట): మండలంలోని మాగుటూరు, బసిరెడ్డిపల్లెలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. బసిరెడ్డిపల్లెకు చెందిన మాజీ వార్డ్ మెంబర్ రమేష్ ఆధ్వర్యంలో 35 కుటుంబాలు, మాగుటూరుకు చెందిన బి.వెంకటేశ్వర్లు, నల్లబోతుల వెంకటేశ్వర్లు, కొండయ్య యాదవ్, గంగులయ్య ఆధ్వర్యంలో 15 కుటుంబాలకు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ మేడూరి వెంకట్రావ్, మాజీ సర్పంచ్‌లు నారు మాధవరెడ్డి, భీమిరెడ్డి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన మాజీ వార్డు మెంబర్

కంభం: కందులాపురం పంచాయతీకి చెందిన మాజీ వార్డు మెంబర్ షేక్ మౌలాలీ టీడీపీని వీడి మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి మౌలాలీకి పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు ఇర్ఫాన్, ఇబ్రహీం, రమణ, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

వైఎస్సార్ సీపీలో చేరిన మాజీ కో ఆప్షన్ మెంబర్

బేస్తవారిపేట: టీడీపీకి చెందిన మాజీ కో ఆప్షన్ మెంబర్ మహబూబ్ బేగ్, అతని అనుచరులు వైఎస్సార్ సీపీలో ఆ పార్టీ గిద్దలూరు అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగారునరెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో మంగళవారం చేరారు. మహబూబ్ బేగ్, పఠాన్ ఉస్మాన్ ఖాన్, అలీమ్ బేగ్, అజీజ్ బేగ్‌లకు పార్టీ కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు. కో ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, నాయకులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

కురిచేడు: మండల కేంద్రంలోని రజక కాలనీకి చెందిన 20 కుటుంబాల వారు టీడీపీని వీడి మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. రజక కాలనీకి చెందిన మాచవరపు సురేష్, నరేష్, తిరుపతయ్య, కొండలు, నరసింహులు, సుబ్బయ్య, ఆదిలక్ష్మి, రేణుక, నాసరమ్మ, రమణతో పాటు మరో 10 కుటుంబాల వారు పార్టీలో చేరారు. వారిని శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాలిమూటు దేవప్రసాద్, మండల జేసీఎస్ కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకుడు షేక్ ఖాశీం, వెంకటనారాయణ పాల్గొన్నారు.



కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న టీడీపీ వర్గీయులు



టీడీపీ నేతలకు కండువాలు కప్పుతున్న బూచేపల్లి



త్రిపురాంతకంలో అభివాదం చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులు చెవిరెడ్డి, తాటిపర్తి, ర్యాలీలో పార్టీ కార్యకర్తలు (ఫైల్)

కార్యకర్తల్లో జోష్

- ఉత్సాహం నింపిన ఆత్మీయ సమావేశం
- వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం అంటున్న జనం

త్రిపురాంతకం: వైఎస్సార్ సీపీలో జోష్ నెలకొంది. ఒంగోలు పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి గత ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశం పార్టీ కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించింది. పార్టీ నిర్వహించిన ర్యాలీలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్సార్ అభ్యర్థులకు ప్రజలు నీరాజనం పలికారు. వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ నుంచి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పార్టీ కార్యర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి ముందుగా గజమాలతో నివాళులర్పించి ప్రారంభించిన కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. భారీ ర్యాలిగా వస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌లను ముందుండి నడిపించారు. ఈ ఎన్నిక కేవలం ఎంపీ, ఎమ్మెల్యే కోసం కాదని జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు జరుగుతున్న పోరాటంలో విజయం బావుటా ఎగురవేయాలని చెవిరెడ్డి భాస్కరరెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగనన్నను అంతగా అభిమానించే రెండో నియోజకవర్గం యర్రగొండపాలెంగా అభివర్ణించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహం నింపింది. అన్ని వర్గాల ప్రజల నుంచి వైఎస్సార్ సీపీకి సంపూర్ణ మద్దతు ఉంది. దాంతో మరో సారి విజయం సాధించి తమ సత్తా చాటాలని కార్యర్తలు ఉవ్విళ్లూరుతున్నారు. వైఎస్సార్ ఆత్మీయ సమావేశాలు అభ్యర్థుల విజయావకాశాలకు చక్కని బాట వేశాయి.

మాజీ సైనికులకు అండగా వైఎస్సార్ సీపీ



కేపీకి మద్దతు తెలుపుతున్న మాజీ సైనికుల సంఘ నాయకులు

గిద్దలూరు రూరల్: నియోజకవర్గంలోని మాజీ సైనికులకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని ఆ పార్టీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని ఒంగోలు రోడ్డు కంటైనర్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని మాజీ సైనికులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి సేవ చేసే వారికి వారి కుటుంబాలకు సేవ చేసుకునే భాగ్యాన్ని జగనన్న తనకు కల్పించారన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మాజీ సైనికులకు, సైన్యంలో పనిచేస్తున్న సైనిక కుటుంబాలకు పూర్తిగా అండగా ఉంటానన్నారు. వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పని చేస్తామన్నారు. గిద్దలూరు పట్టణంలోని అమరవీరుల స్థూపం, కేంద్రీయ విద్యాలయం, ఇంటి స్థలం వంటి సమస్యలను నెరవేరుస్తానన్నారు. ఢిల్లీ నుంచి విజయవాడ, గుంటూరు, గుంతకల్, వయా గిద్దలూరు మీదుగా ఒక రైలు సర్వీసు నడిపేలా మాజీ సైనికులు కోరారు. ఆ కోరిక మేరకు కాబోయే ఎంపీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ద్వారా పూర్తి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులంతా ముక్త కంఠంతో జై జగన్ జై జగన్ అంటూ పెద్ద పెద్ద నినాదాలు చేశారు. మాజీ సైనికుల సంఘ నాయకులు పల్లెబోయిన వెంకటరాజు, బొల్లా బాలిరెడ్డి, గురుప్రసాద్ యాదవ్, అంకయ్య, కృష్ణారెడ్డి, చీమలదిన్నె లక్ష్మణ్‌బాబు, కాశయ్య పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేసింది చంద్రబాబే

- 10 ఏళ్లు అధికారంలో ఉన్న బీజేపీ వర్గీకరణ ఎందుకు చేయలేదు?
- వందశాతం హామీల అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే
- 600 హామీలిచ్చి ఒక్కటీ అమలు చేయని వ్యక్తి చంద్రబాబు
- మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు మాదిగ



మాట్లాడుతున్న కొమ్మూరి కనకారావు మాదిగ

దర్శి: మాదిగలను మోసం చేసింది చంద్రబాబు, కృష్ణమాదిగ, బీజేపీ పార్టీలే అని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు మాదిగ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 100 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అయితే..600 హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయని వ్యక్తి చంద్రబాబు అన్నారు. 40 ఏళ్ల చంద్రబాబు రాజకీయ జీవితంలో చెప్పుకోవడానికి ఏం లేక రాజకీయ పార్టీలను, కులసంఘాలను వెంటపెట్టుకుని ఓట్లడుగుతుంటే... సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీకు మేలు జరిగితేనే నాకు ఓటేయండని ధైర్యంగా అడుగుతున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మోసం చేసింది చంద్రబాబు, బీజేపీ, మంద కృష్ణ మాదిగలే అని చెప్పారు. 10 ఏళ్ల అధికారంలో ఉన్న బీజేపీ ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయలేదని ప్రశ్నించారు. చంద్రబాబు పెంపుడు వృక్షం మందకృష్ణ మాదిగ అని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు 40సార్లు ఢిల్లీ వెళ్లి వర్గీకరణ విషయం అడిగారా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను అణగదొక్కాలనే చంద్రబాబు కుట్రలో మందకృష్ణ మాదిగ పావుగా మారారన్నారు. అబద్ధానికి..వాస్తవానికి, నీతికి..నిజాయితీకి మధ్య జరుగుతున్న యుద్ధమే ఈ ఎన్నికలు అని స్పష్టం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనారీలకు అన్ని విధాలా న్యాయం చేశారన్నారు. ఎన్నికల ముందు ప్రజల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్న మందకృష్ణ, చంద్రబాబు, బీజేపీల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, ముండ్లమూరు జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, గర్నెపూడి సామ్యేల్, కొడవటి జాన్, కె.సన్నీ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

- ఏపీఐఐసీ చైర్మన్ జంకె



జంకె రామిరెడ్డి నగర్‌లో మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం రూరల్: కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని జంకె రామిరెడ్డి నగర్‌లో గ్రామస్తులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కుటుంబానికి చేసిన మంచిని ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, జంకె వెంకట నారాయణరెడ్డి, జానపాటి ఆవులయ్య, చాగంటి వెంకట నారాయణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య పాల్గొన్నారు.

హత్య కేసు కొట్టివేత

మార్కాపురంటౌన్: దొనకొండ మండలం రాగమక్కపల్లిలో పిడిపోగు ప్రభుకుమార్, చెన్నమ్మ, శ్రీరాం సంతోషమ్మలపై నమోదైన వరకట్న వేధింపు హత్య కేసు కొట్టివేస్తూ ఆరో అదనపు న్యాయమూర్తి ఎం శుభవాణి మంగళవారం తీర్పుచెప్పినట్లు న్యాయవాది ఎం శ్రీరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే మార్కాపురం మండలం జమ్మనపల్లి గ్రామానికి చెందిన పిడిపోగు కరుణమ్మను దొనకొండ మండలం రాగమక్కపల్లికి చెందిన ప్రభుకుమార్‌తో వివాహమైంది. అయితే కరుణమ్మ 2009 మే 11న మృతి చెందింది. మృతురాలి తండ్రి పెద్దసుబ్బయ్య తన కూతురిని వరకట్న వేధింపులకు గురిచేసి హత్య చేశారని దొనకొండ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మంగళవారం జరిగిన తుది విచారణలో నిందితులపై మోపిన నేరం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పినట్లు న్యాయవాది శ్రీరామిరెడ్డి తెలిపారు.

జగనన్నకు అండగా నిలుద్దాం



వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్నకు అందరం కలిసికట్టుగా అండగా నిలబడదామని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని 9,10వ వార్డుల్లోని సీతారాములవారి వీధి, సుంకాలమ్మ వీధుల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. నాగార్జునరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, ఎమ్మెల్యే సోదరి పద్మ, వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, కౌన్సిలర్లు ముద్దర్ల లక్ష్మీదేవి, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, కంచిపల్లె సర్పంచి సమాధుల వెంకట రాజమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు దేమా శ్రీరాములు యాదవ్, గుల్లా రామకృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, కోటా సత్యనారాయణ, బాదం గోపాల్, పోలేపల్లె శివ, గర్రె వెంకట సుబ్బారావు, కాపు సంఘ నాయకులు కావేటి ఈశ్వర్‌నాయుడు, ముద్దర్ల శ్రీను, జానకి రంగనాయకులు, పాలుగుళ్ల నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, పాల్ ప్రతాప్, పాముల శ్రీకాంత్ యాదవ్, నాసరి శ్రీను, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, పాలుగుళ్ల అనసూయ, రమణస్వామి, సునిల్‌రెడ్డి, అపర్ణరెడ్డి, మైనార్టీ నాయకులు గఫూర్, అబ్దుల్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు మృతికి వైఎస్సార్ సీపీ నాయకుల నివాళి

ముండ్లమూరు: మండలంలోని పూరిమెట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు రావూరి వెంకటేశ్వర్లు గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఆ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి తన సంతాపం తెలిపారు. మండల ఇన్‌చార్జిలు కాపా నరసింహారెడ్డి, వెంకటరత్నం, ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డిలు మంగళవారం రాత్రి గ్రామానికి చేరుకొని వెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, నాయకులు చొప్పరపు రామారావు, ఉమ్మారెడ్డి భాస్కరరెడ్డి ఉన్నారు.

వలంటీర్ల రాజీనామా

యర్రగొండపాలెం: మండలంలోని మురారిపల్లె సచివాలయం, యర్రగొండపాలెం-4 సచివాలయాల పరిధిలో మొతం 17 మంది వలంటీర్లు మంగళవారం తమ పదవులకు రాజీనామా చేశారు. వీరు తమ రాజీనామా పత్రాలను ఆయా సచివాలయాల కార్యదర్శులకు స్వయంగా అందించారు.

జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి



ప్రచారం చేస్తున్న అన్నా కృష్ణచైతన్య



దుర్గాకుమారిని సన్మానిస్తున్న మహిళలు



జాఫ్లాపురంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న అన్నా అనుషా



తర్లుపాడు బీసీ కాలనీలో ప్రచారం చేస్తున్న కృష్ణచైతన్య

తర్లుపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు తనయుడు కృష్ణచైతన్య స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం తర్లుపాడు బీసీ కాలనీలో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గడప గడపలో కృష్ణచైతన్యకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పలువురు మహిళలు హారతులిచ్చి వీరతిలకం దిద్దారు. జగనన్న పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెన్నా ఇందిర, సర్పంచ్ పి.వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, జిల్లా జేసీఎస్ కన్వీనర్ రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు మల్లికార్జునరెడ్డి, కె.రామకృష్ణారెడ్డి, నడికట్టు భాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యులు నాగమణి, కె.నాగలక్ష్మి, శివ, ఎబినేజర్‌లు కృష్ణచైతన్యకు ఘన స్వాగతం పలికారు. వైస్ ఎంపీపీలు చెన్నకేశవులు, సుజాత, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు పెద్ద మస్తాన్, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, మహిళా విభాగం నాయకురాలు కంది ప్రమీలారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఆంజనేయులు, గంట వెంకటరెడ్డి, మీరయ్య, ఎంపీటీసీలు పార్వతీ రమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు శేషయ్య, శివనారాయణరెడ్డి, కుందురు సత్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, దేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ టి.మల్లారెడ్డి, వ్యవసాయ కమిటీ చైర్మన్ వెలుగు వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కన్వీనర్ తారక్‌సాయి పాల్గొన్నారు. **మార్కాపురం టౌన్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ యువ నాయకుడు అన్నా కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలోని 21 బ్లాక్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్ఐసీ ఆఫీసు, సిఫాని వీధి, శివకుమారి హాస్పిటల్ ఏరియా, శ్రీనివాస థియేటర్ తదితర ఏరియాల్లో ప్రచారం హోరెత్తించారు. కౌన్సిలర్లు షేక్ సలీం, కరీంబాషా, షెక్షావలి, మాజీ జెడ్పీటీసీ రంగారెడ్డి, రోజ్‌లిడియా, మాజీ కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, నాలి కొండయ్య, కంది ప్రమీలారెడ్డి, నాగరాజుగౌడ్, బొందిలి బాలాజీ సింగ్, శ్రీనివాసులు, గుటూరి సతీష్‌కుమార్, వినోద్‌సింగ్, సాయి, సాహెల్ పాల్గొన్నారు.

మామ గెలుపు కోసం కోడలు ప్రచారం

పొదిలి రూరల్: ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు కోడలు అన్నా అనూషా దూసుకపోతోంది. తమ మామ మార్కాపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావడంతో ఆయన విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పొదిలి మండలం కంభాలపాడు ఎస్సీకాలనీ, జాఫ్లాపురంలో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత ప్రచారానికి వచ్చిన అనూషాకు స్థానిక మహిళలు స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ ఆమె ప్రజలకు వివరించారు. ప్రజలకు మరింత అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పట్టణ కన్వీనర్ ఎస్‌కే నూర్జహాన్‌బేగం, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, మోరా శంకర్‌రెడ్డి, దోర్నాల వరలక్ష్మమ్మ, మెట్టు రమణమ్మ, తల్లపు వెంకట నారాయణరెడ్డి, కసిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నాగిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, అంబటి సీతారామిరెడ్డి, మల్లాపురం నరసింహులు, చుక్కా వెంకట యాదవ్, శ్రీను ఉన్నారు.

అన్నాను గెలిపించే బాధ్యత మీదే

మార్కాపురం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన భర్త ఎమ్మెల్యే అన్నా రాంబాబును గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఆయన సతీమణి అన్నా దుర్గా కుమారి కోరారు. మంగళవారం ఆమె పార్టీ నాయకులతో కలిసి పేరంబజారు, గాంధీ బజారు, నెహ్రూ బజారులో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాయని, ముఖ్యమంత్రి మార్కాపురానికి మెడికల్ కాలేజీ మంజూరు చేశారన్నారు. తన భర్త అన్నా రాంబాబు పేద ప్రజల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తని, గతంలో పట్టణంలో నీటి సమస్య వచ్చినప్పుడు ట్యాంకర్లు ఏర్పాటు చేసి ఉచితంగా నీటిని అందించారని పేర్కొన్నారు. పలువురు మహిళలు ఆమెకు హారతులిచ్చి స్వాగతం పలికారు. మున్సిపల్ చైర్మన్ సతీమణి లీలావతి, కౌన్సిలర్లు దారి వేముల హర్షిత, దొడ్డ భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి, తాళ్లపల్లి శేషమ్మ, హరిత పాల్గొన్నారు.